# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

మే - 2016 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## దేవుని చేతికి
## అప్పగించబడి, ఆశీర్వదించబడి, విరువబడి, మిగిలిన రొట్టెలు

**"సాయంకాలమైనప్పుడు శిష్యులాయనయొద్దకు వచ్చి ఇది అరణ్యప్రదేశము, ఇప్పటికే ప్రొద్దుపోయెను, ఈ జనులు గ్రామములలోనికి వెళ్లి భోజనపధార్థములు కొనుక్కొనుటకై వారిని పంపివేయుమని చెప్పిరి. యేసు-వారు వెళ్లనక్కరలేదు, మీరే వారికి భోజనము పెట్టుడని వారితో చెప్పగా" మత్తయి 14:15**

ఒకరోజు యేసుప్రభువు ఆకలితో ఉన్న ప్రజలను చూసి "శిష్యులారా! ఈ ప్రజలందరికి మీరు భోజనంపెట్టండి" అనిశిష్యులతో అన్నాడు. ఆయన శిష్యులు అయ్యా! వేలకొలదిగా ప్రజలు ఇక్కడ ఉన్నారు. వీరికి భోజనంపెట్టడానికి మాదగ్గర ఏమిలేదని వారు ప్రభువుకు సమాధానమిచ్చారు. దేవునివాక్యం వినడానికి కొన్నివేలమంది ప్రజలు అరణ్యానికి వచ్చారు. ఆ దినాలలో బస్సులులేవు, ఆటోలు లేవు,స్కూటర్స్‌లేవు, సైకిళ్లులేవు అయినా కొన్నివేలమంది ప్రజలు దేవుని మాటలను వినడానికి అరణ్యానికి వచ్చారు. ఇంతమందిప్రజలు త్రాగడనికి అరణ్యంలో నీళ్ళులేవు, వారిని కూర్చుండబెట్టుటకు ఫంక్షన్‌హాల్స్ లేవు. ఈ అరణ్యానికి తరలివచ్చిన వేలాదిమంది ప్రజలు ఎండలో కూర్చుని వాక్యం వింటున్నారు. కొన్నివేలమంది ప్రజలు అరణ్యానికి వచ్చి ఎండలో కూర్చున్నారు. చిన్నలు, పెద్దలువచ్చారు, స్త్రీలు పురుషులందరు కూడ ఆ ఎండలో కూర్చుని వాక్యం విన్నారు. సాయంకాలంవరకు ఎవ్వరు కదలలేరు. ఇంకా ప్రభువు వాక్యం చెబితే బాగుండేదని ఆయన మాటలువింటే మారోగాలు మాకు జ్ఞాపకం రావడం లేదు. మాకు ఉల్లాసం ఉత్సాహం కలుగుతుంది. చింతచికాగు అంతా తొలగిపోతుంది. దయగలిగిన మాటలు ఇంకా మాట్లాడితే వినాలి అనే ఆశతో ప్రజలు కూర్చున్నారు. శిష్యులు వచ్చి అంటున్నారు, అయ్యా! సాయంకాలమైంది, ఇంకాసేపు అయితే చీకటి పడ్తుంది. ప్రజలువచ్చి చాలాసేపు అయింది

ఆకలితో ఉన్నారు. వారు సొమ్మసిల్లిపోతారేమో వారిని ఇంటికిపంపించండి అని ఈ విధంగా ప్రభువుతో మాట్లాడుతున్నారు శిష్యులు. అందుకు ప్రభువు ఆకలి అవుతుందని అంటున్నారుగదా! వారికి భోజనం పెట్టండి, వారి ఆకలితీర్చండి అన్నాడు. శిశ్యులు అయ్యా! వీరి ఆకలి తీర్చడానికి మా దగ్గర రొట్టెలు ఎక్కడివి? ఇన్నివేలమంది ప్రజలకు ఎలా ఆకలితీర్చగలం? ఇది మనకు సాధ్యంకానిపని అని చెప్పారు. అందుకు ప్రభువు మీ దగ్గర ఏమైనా ఉన్నదా? అని అడుగగానే వీరి మాటలువింటున్న ఒకచిన్నవాడు తనదగ్గర ఉన్న ఐదురొట్టెలను రెండుచేపలను తీసుకువచ్చి ప్రభువు చేతిలో పెట్టాడు. యేసుప్రభువు చేతిలో ఒకపిల్లవాడు తీసుకొనివచ్చిన ఐదురొట్టెలు రెండుచేపలు ఉన్నాయి. ఈ పిల్లవాడు ఎందుకు వాటిని తనవెంట తెచ్చుకున్నాడు? బాబునీవు అరణ్యానికి వెళ్తున్నావు, అక్కడనీకు ఎవరు ఆహారం పెడ్తారు? కాబట్టి నీకు ఆకలి అయినప్పుడు ఈ రొట్టెలను తిను అని తన తల్లి రొట్టెలు చేసి క్యారేజి పంపించింది.

తాను తెచ్చుకున్న ఈ రొట్టెలను చేపలను పిల్లవాడు తీసుకొనివచ్చి, వాక్యం చెప్తున్న సమయంలో టిఫిన్ తీసి రొట్టెను తింటూ వాక్యం వినడం లేదు. తానుతెచ్చుకున్న టిఫిన్ మరచిపోయి తన ఆకలిని మరచి శ్రద్ధగా వాక్యంవింటున్నాడు. శ్రద్దగా వాక్యంవినాలి విన్నవారి జీవితాలు మాత్రమే అద్భుతంగా మారుతాయి. వాక్యం వినకుండా నిద్రపోయేవారు, సెల్‌ఫోన్స్‌తో ఆడుకునేవారు, వారు వస్తున్నప్పుడే ఒక దయ్యంతో వస్తారు, ఇక్కడ కొంతమంది దయ్యాలనుండి విడుదలపొంది వాటిని విడిచిపోతారు గనుక వాక్యం శ్రద్ధగా విననివారు వెళ్తున్నప్పుడు ఆ దయ్యాలను వెంటబెట్టుకొని వెళ్తారు. కొంతమంది మందిరానికి వస్తారు కాని వారిమనస్సంతా ఇంటిలో ఉన్న వంటలమీద, వారు వదిలివచ్చిన చెప్పులమీద ఇంట్లో మిగిలివున్న పనులు, కార్యక్రమాలమీదనే ఉంటుంది. ఎందుకంటే వారిని సాతాను వాక్యం విననివ్వడు. వాక్యం వింటే జీవితం మారుతుంది, జీవితం మారితే సాతాను వారిలో ఉండడానికి ఆస్కారం లేదు. వాక్యం జీవము కలిగినది, అది రెండంచులుగల వాడియైన ఖడ్గము గనుక ప్రాణాత్మశరీరంలోనికి దూసుకెళ్లి, బాధలను వ్యాధులను బయటకు పారద్రోలుతుంది. ఇంతటి శక్తికలిగిన దేవునివాక్యం నీలోనికి రాకుండా సాతాను అభ్యంతర పరుస్తుంది. సమాధిలో ప్రేతవస్త్రాలతో కట్టబడి లాజరు ఉన్నాడు. యేసుప్రభువు ఆ సమాధిలోనికి వెళ్లలేదు, తలమీద చేతులు పెట్టలేదు, సమాధిబయట చాలా దూరంలో ఉన్నాడు.

మేము లాజరు సమాధిని చూసి ఆశ్చర్యపోయాము. ఎందుకంటే ఇంచుమించు చాలామెట్లు లోనికి దిగివెళ్ళాలి. అందులోనికి ఒక్కరే దిగివెళ్ళాలి, ఒక్కరే ఎక్కాలి. ఇద్దరు నడిచేంత దారిఉండదు. తొలిపించబడిన రాయిలో లాజరుశవం పెట్టారు. సమాధికి కొంతదూరం నుండి "లాజరు, లేచిబయటకురా... " అనగానే జీవముగల దేవునిమాటవెళ్లి లోపల కుళ్లిపోయిన శవాన్ని జీవముతో బయటకు నడిపించింది. అప్పటికే కుళ్లిపోయి శవం వాసనకొడ్తుంది. మార్త

అంటుంది ఇదిగో లాజరు సమాధితలుపు తీయమంటున్నారు ఇప్పటికే అతను వాసనకొడ్తున్నాడు. మార్తక్క ఇచ్చిన స్టేట్‌మెంట్ " ఇప్పటికే అతను వాసనకొడ్తున్నాడు" అని చెప్పింది. వాసనతో కుళ్ళిపోయిన శవం కంపుకొడుతూవుంటే రాయి దొర్లించమని చెప్పి లోనికి వెళ్ళకుండా తనవాక్కు ద్వారా లాజరును సజీవునిగా లేపాడు మనయేసయ్యా. శవందగ్గర ఏడుస్తారు, రోధిస్తారు, కాని ఎవరైన శవంతో మాట్లాడతారా? శవం లేచికుర్చుంటుందా? ఎందుకు ఏడుస్తున్నారని శవం అడుగుతుందా? కాని దేవుడు శవంతో చెప్తున్నాడు. "లాజర్ బయటికి రా" అది జీవముకలిగిన మాట, అదిశక్తి కలిగినమాట, పంచభూతాలను నిర్మించి, సృష్టిని చేసినమాట, ఆకాశ నక్షత్రాలను చేసినమాట చనిపోయిన శవం దగ్గరకు వెళ్ళగానే ప్రేతవస్త్రాలతో కట్టబడినవాడు కట్లుండగానే బయటికివచ్చాడు.

ఈ జీవముకలిగిన మాటలను అరణ్యంలో ప్రజలు వింటున్నారు. ఒక్కరు కూడా లేచి బయటికి వెళ్ళడంలేదు. దాహం అని బాత్రూం అని అసలు లేవడం లేదు. పిల్లవాడు ఉదయకాలం తెచ్చిన ఆహారం మధ్యాహ్నమైనా కనీసం సాయంకాలమైనా తినాలి. ఆహారం అలానే ఉంచాడు. ఆహారం తినలేదు. పెద్దలతో పాటు శ్రద్దగా దేవునివాక్యం వింటున్నాడు. ఆకలి అవుతుంది, దాహం అవుతుంది తినడానికి వెళ్దామని అక్కడ ఉన్న ప్రజలలో ఏ ఒక్కరు పైకిలేవలేదు. ప్రజలు లేవట్లేదు కాని శిష్యులు సాయంకాలమైంది ప్రజలకు ఆకలి అవుతుందని అన్నారు. అందుకు దేవుడు ఆకలి అవుతుందని అంటున్నారు గదా! వారికి ఆహారం మీరేపెట్టండి అని అన్నాడు. చిన్నవాడు తానుతినకుండా దాచిపెట్టిన రొట్టెలు తీసుకువచ్చి ప్రభువు చేతిలో పెట్టాడు. చిన్నవానిచేతిలో ఉన్న రొట్టెలు ప్రభువు చేతిలోనికి వచ్చాయి. ప్రభువు ఈ రొట్టెలను ఏం చేసాడు? ఈ రొట్టెల గురించిన ప్రణాళిక అలోచన ఎలా ఉంది? శిష్యులు 12 మంది విచిత్రంగా చూస్తున్నారు. ఈ 5రొట్టెలు 2చేపలను ఈ పిల్లవాడు తీసుకువచ్చాడు. ఈ 5రొట్టెలు 5వేలమందికి ఎలాపెడ్తారు? అని శిష్యులు తమలోతాము అనుకుంటున్నారు.

## అప్పగింపబడిన రొట్టెలు

**" ఆ అయిదు రొట్టెలను రెండుచేపలను పట్టుకొని ................ శిష్యులు జనులకు వడ్డించిరి. మత్తయి 14:19".**

ఆకాశం వైపు కన్నులెత్తి రొట్టెను చూపించి ఆశీర్వదించాడు. ఏవిధంగా రొట్టెలు ప్రభువు చేతులకు అప్పగింపబడ్డాయో ఈరోజు నీవు నీ ఉద్యోగం, నీ సర్వసంపదలు, నీ కుటుంబం ఆశీర్వదింపబడాలంటే నీవు ఆత్మీయకంగా, ఆర్థికంగా అన్ని విషయాల్లో ఆశీర్వాదకరంగా ఉండాలంటే రొట్టెలు ఏవిధంగా ప్రభువు చేతికి అప్పగించుకున్నాయో నీవు కూడా నీ జీవితాన్ని ప్రభువుకు అప్పగించుకోవాలి. ఆయనకు అప్పగించుకునే వారిని దేవుడు అశీర్వదిస్తాడు. ప్రభువును నమ్ముకున్నావు మరి అప్పగించుకున్నావా? నీ దేహాన్ని అప్పగించుకున్నావా? నీ

ఆలోచనలు అప్పగించుకున్నావా? చక్కగా మందిరానికి వెళ్తున్నావు నీ నేత్రాలను అప్పగించుకున్నావా? సర్వాన్ని దేవునికి అప్పగించుకున్నావా? ప్రభువు నీ కోసం సర్వం అప్పగించుకున్నాడు కదా! ప్రభువుకొరకు ఏమైనా అప్పగించుకున్నావా? చాలామంది ప్రార్థనా అంశాలు వ్రాసి ఇస్తారు. ప్రార్థనాంశాలు ప్రార్థనాంశాలుగానే ఉండిపోతాయి. ఎన్ని సంవత్సరాలు ప్రార్థించినా వారిజీవితంలో ఆశీర్వాదాలు పొందలేరు. వారు ఆశీర్వదింపబడకపోవడానికి కారణం వారు దేవునికి అప్పగించుకోకపోవడం. రొట్టెలు ప్రభువుకు ఎలాగున అప్పగించుకున్నాయో మనముకూడా ప్రభువుకు పూర్తిగా అప్పగించుకోవాలి. అప్పగించుకున్న రొట్టెను ఆశీర్వదించిన దేవుడు నిశ్చయంగా ఆయనపోలికలో ఉన్న నిన్ను ఆశీర్వదిస్తాడు. యెహోవా ఆశీర్వాదం ఐశ్వర్యం ఇస్తుంది, ఆశీర్వాదం జ్ఞానమును ఇస్తుంది. ఆశీర్వాదం ఆరోగ్యం ఇచ్చి ఆయుష్షును పొడిగిస్తుంది. యెహోవా ఆశీర్వాదం సమస్యలనుండి విడిపిస్తుంది. యెహోవా ఆశీర్వాదం శత్రువులను తరుముతుంది. యెహోవా ఆశీర్వాదం నీ స్నేహితులు బంధువులు నిన్ను చూసి నీ అభివృద్ధిని చూసి ఇదేమి అని ఆశ్చర్యపడునట్లుగా చేస్తుంది.

నీ జీవితం ఆశీర్వాదకరంగా మారాలంటే పరిశుద్ధగ్రంథం చెప్తున్న నగ్నసత్యం ప్రభువుకు నీ జీవితాన్ని అప్పగించుకోవడం. ప్రభుచేతిలో నీ జీవితాన్నిపెట్టు ప్రభుచేతిలో నీ బలమును, ప్రభుచేతిలో నీ జ్ఞానాన్ని నీవు ఆయనకు సంపూర్ణంగా అప్పగించుకో. సమర్పించుకున్నవారిని అప్పగించుకున్నవారిని పైకెత్తి ఆశీర్వదిస్తాడు. చాలామంది మేము చదివి డెవలప్ అవుతాము వ్యాపారం చేసి డెవలప్ అవుతాము, మాకు బంధుబలగం ఉంది ఏదైనా సాధిస్తాము అని అనుకుంటారు. కాని నీవు ఏమి సాధించలేవు. నీకంటే జ్ఞానం కలిగినవారు ఈలోకంలో ఉన్నారు. నీ కంటే బలముకలిగినవారు ఈ లోకములో ఉన్నారు. నీ కంటే డబ్బుకలిగినవారు ఈ లోకంలో ఉన్నారు. నీ కంటే అందచందాలు కలిగినవారు లోకంలోఉన్నారు. వారు ఏమి సాధించలేదు. నీవు కూడా ఏమిసాధించలేవు. అందుకే 4దినాలు ఈ భూమిపై బ్రతికే బ్రతుకును సమాజానికి, సంఘానికి ఆశీర్వాదకరంగా మార్చుకోవాలి. ఇతరులకు ఆశీర్వాదకరంగా నీకునీవు ఆశీర్వాదకరంగా, నీ బంధువులకు ఆశీర్వాదకరంగా స్నేహితులకు ఆశీర్వాదకరంగా, నీ తల్లిదండ్రులకు ఆశీర్వాదకరంగా వుండాలి. వారు కూడా నీవు నాకు ఆశీర్వాదకరంగా ఉన్నావని సాక్ష్యమివ్వాలి. బ్రతుకుఅంటే నీకు నీవే నీడగా ఉండడం కాదు పదిమందికి నీడనివ్వాలి. చెట్టునుచూడండి కొన్ని పశువులువచ్చి దానిక్రింద పడుకుంటాయి. పదిరకాలైన పక్షులువచ్చి గూళ్లుకట్టుకుంటాయి, అనేకరకాలైన ఫలములను ఇస్తాయి. ఈవిధంగా ఎంత మందికి ప్రయోజనకరంగా ఉన్నాయో గమనించారా? ఒకచెట్టు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉన్నప్పుడు నీవు ఎందుకు ఉండకూడదు? అందుకే నీవు నేను అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండాలి, అనేక ప్రజలకు నన్ను ఆశీర్వాదకరంగా మార్చుమని ప్రార్థించు. అప్పగించుకున్న రొట్టె ఆశీర్వదింపబడింది.

## ఆశీర్వదింపబడిన రొట్టెలు

**"ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి .... శిష్యులు జనులకు వడ్డించిరి. మత్తయి 14:19".**

అయిదు రొట్టెలను చేతిలో పట్టుకొని ఆకాశముతట్టు కన్నులెత్తి ఆశీర్వదించి, నేను అంటాను రొట్టెలకు ఆశీర్వాదము అవసరమా? రొట్టె ఏమైనా పనిచేసేది ఉన్నదా? రొట్టె చదువుకునేది ఉన్నదా? రొట్టె ఏమైనా వ్యాపారం చేస్తుందా? రొట్టెకు ఎందుకు ఆశీర్వాదం? ఆశీర్వాదం మనుష్యులమైన మనకు కావాలి. దేవుడు ఆశీర్వదిస్తే మనకు కావలసినవన్ని లభిస్తాయి. రొట్టెకు ఎందుకు ఆశీర్వాదం కావాలి? నోరులేదు దానికి అవసరతలు లేవు, దానికి ప్రాణం లేక దాన్ని ఎక్కడపడేస్తే అక్కడ పడి ఉండే నిర్జీవమైనది అయితే దానికి ఒకపని ఉంది అదే ఐదువేలమంది ప్రజలయొక్క ఆకలి తీర్చాలి. ఆకలి తీర్చడానికి తెచ్చుకున్న రొట్టె చేతిలో ఉంటే ఏలాంటి ఆశీర్వాదం రొట్టెకు లేదు కాని ప్రభువు చేతిలోనికి రాగానే రొట్టెను ఆశీర్వదించాడు. ఐదువేలమంది ఆకలి తీర్చాడు. రొట్టెకే ఆశీర్వాదం అవసరమైనప్పుడు నీకు నాకు ఆశీర్వాదం కావాలా? వద్దా? మనిషిగా పుట్టి శపించబడిన అనుభవాల్లో రకరకాల వ్యాధులచేత నెమ్మదిలేక కలవరముతో విచారముతో నరకయాతన అనుభవిస్తూ నీఆత్మను పాతాళానికి సిద్దపరచుకుంటున్నావాడా! నీ జీవితం శాపంలోనుండి ఒక ఆశీర్వాదంలోనికి రావాలంటే దేవుని ఆశీర్వాదం నీకు కావాలి. ఇప్పుడు రొట్టెకు కాదు ఆశీర్వాదం మనకు కావాలి ఆశీర్వాదం. ఆసమయంలో రొట్టెకు ఎందుకు ఆశీర్వాదం అవసరమైనదంటే దాని ద్వారా అనేకుల ఆకలి తీరాలి గనుక. రొట్టె ఆశీర్వదింపబడితే తప్ప ప్రజల ఆకలి తీరదుగనుక దేవుడు రొట్టెను ఆశీర్వదించాడు. ఆశీర్వదింపబడకుండా ఈ రొట్టె ప్రజల ఆకలి తీర్చదు.

ఈ రోజు నీవు ఆశీర్వదింపబడకుండా నీ ఆకలి తీరదు. నీవు ఆశీర్వదింపబడకుండా ఇతరుల ఆకలి నీవు తీర్చలేవు. నీమీద ఆధారపడి బ్రతుకుతున్న నీ కుటుంబసభ్యుల ఆకలికూడా తీర్చలేవు. అందుకే దేవుడు ఆ రొట్టెనుపట్టుకుని దానిని ఆశీర్వదించాడు.

ప్రియమైన దైవజనాంగమా! ప్రభువు రొట్టెల్ని ఆశీర్వదించి ప్రజల ఆకలి తీరితే అయిపోతుంది అని అనుకోలేదు. ఈ రోజు దేవునిమందిరములో నిలచి ఆయనసన్నిధిలో వాక్యాన్ని వినడానికి వచ్చిన మీతో ప్రభువు అంటున్నాడు నేను రొట్టెను ఎలా ఆశీర్వదించానో అలాగే నిశ్చయంగా నిన్ను నీ కుటుంబాన్ని ఆశీర్వదిస్తాను అని అంటున్నాడు. ఆయన ఆశీర్వదించే దేవుడు. నీ మీద ఉన్న శాపం పోవాలంటే నీ మీదికి ఆశీర్వాదం రావాలి. ఆశీర్వాదం నీ మీదికి వచ్చినప్పుడు నీమీద నిలిచియున్న శాపం తొలగిపోతుంది. ఆశీర్వాదం వచ్చేంతవరకు శాపం నిలకడగా ఉంటుంది. ఈరొట్టె తల్లిచేతిలో ఆశీర్వదింపబడిందా? బాబు చేతిలో ఆశీర్వదింపబడిందా? ఎవరిచేతిలో ఆశీర్వదింపబడింది? యేసయ్యచేతిలోనే రొట్టెలు ఆశీర్వదింపబడినాయి.

## విరువబడిన రొట్టెలు

**ఆ అయిదు రొట్టెలను రెండుచేపలను పట్టుకొని ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి ఆ రొట్టెను విరిచి" మత్తయి 14:19.**

రొట్టె ఎప్పుడు విరువబడింది? ఆశీర్వదింపబడినతర్వాతే రొట్టె విరువబడింది. అనగా ఆశీర్వాదం లేనివారిని ప్రభువు విరువడు. దేవుడు నిన్ను మొదట ఆశీర్వదించి తర్వాత ఆశీర్వదింపబడిన రొట్టెను విరిచినట్లుగా విరుస్తాడు. యోబును దేవుడు చాలా దీవించాడు. ఉత్తర దిక్కున యోబు అంతటి భక్తుడు, ధనవంతుడు ఎవరులేరు. ఇంచుమించు 3,4 వందలమంది పనివాళ్లు తన ఇంటిలో వున్నారు. పిల్లలు ఉన్నారు ఆస్తులుఅంతస్థులు ఉన్నాయి. దేవుడు చాలా ఆశీర్వదించాడు. అయితే ఒకరోజు సాతాను భూమిమీద తిరుగుతూ తిరుగుతూ దేవునిదగ్గరకు వెళ్ళాడు. ఆరోజే దేవదూతలందరికి మీటింగ్ జరుగుతుంది. ఒకప్పుడు అదికూడా దేవదూత గనుక ఈ సాతానుకూడా వెళ్లింది. అన్ని దూతలుపాటలుపాడి వారిస్థానాలకు వారు వెళ్లిపోయారు. అక్కడేవున్న సాతాన్ను చూసి దేవుడు అన్నాడు ఎక్కడినుంచి వచ్చావు? అని అడిగితే నేను భూమిమీద అటుఇటు తిరుగుతూ వచ్చాను అనిచెప్పింది. కుక్క తిరిగినట్లు తిరగడమే వానిపని "నేను అటుఇటు తిరిగాను, ఒక భక్తుడు ఊజుదేశంలో కన్పించాడు. అతనిపేరు యోబు. అతను దేవా!దేవా! అంటున్నాడు. ఊరకనే యోబు భక్తి చేస్తున్నాడా? నీవు అన్ని ఇచ్చావు గనుక దేవుడు దేవుడు అంటున్నాడు. నీవు అన్ని తీసివేస్తే నిన్ను తిట్టి వదిలిపెడతాడని" సాతాను చెప్పింది. దేవుడు అన్నాడు సరే పరీక్షించుతావా? పరీక్షించు అన్నాడు.

అంతే సాతానువచ్చి యోబుకు కలిగిన యావదాస్థిని తీసివేసాడు. దేహమంతా భయంకరమైన పుండ్లనుపెట్టాడు. భార్యకూడా వచ్చి దేవుడు దేవుడనిఎంతకాలం అంటావు? దేవున్నిధూషించి చనిపో అని భార్య అసహ్యించుకుంది. కష్టసుఖాలుపంచుకోవలసిన భార్య వచ్చి చీము రక్తం కడిగేదిపోయి, దేవుడు దేవుడని ఎందుకు అంటావు? దేవున్ని తిట్టి చచ్చిపో అని తిడుతుంది. యోబు త్రాగుబోతుకాదు, భార్యను హింసించేవాడుకాదు. యోబు మంచి నీతిపరుడు. దేవుడు అన్ని ఇచ్చినప్పుడు కడుపునిండా తిన్నాము, ఇప్పుడు కష్టంవచ్చింది దేవున్ని తిట్టమని మూర్ఖురాలు మాట్లాడినట్లు మాట్లాడతావేమిటి? అని తన భార్యకు సమాధానమిచ్చాడు. అందరు అతన్ని ధూషించినా యోబు మాత్రం దేవున్ని విడిచిపెట్టలేదు. తన భక్తిని విడిచిపెట్టలేదు. ఈవిధముగా ఆశీర్వదించబడిన యోబుజీవితంలో కష్టాలు, బాధలు, నిందలు వచ్చాయి. అయితే ఏమాత్రం ప్రభువును విడిచిపెట్టకుండా నిలబడ్డాడు. తర్వాత దేవుడు యోబును రెండంతలుగా ఆశీర్వదించాడు.

ఇక్కడ ఆశీర్వదింపబడిన యోబును విరిచాడా ? లేదా? దేవుడు నిన్ను ఎప్పుడు విరుస్తాడంటే ఎప్పుడైతే నీవు దీవించబడుతుంటావో అప్పుడు దేవుడు నిన్ను విరుస్తాడు. అనగా కొన్ని శ్రమలకు, శోధనలకు నిన్ను అప్పగిస్తాడు. కొన్ని పరీక్షలకు అప్పగిస్తాడు. నిన్ను తీసుకెళ్లి నిప్పులకొలిమిలో వేస్తాడు. భయంకరమైన కష్టములో నిన్ను విరుస్తాడు.ఎందుకు ఈ కష్టం

వచ్చిందని అనుకుంటావు. ఏ పాపం చేయలేదు, ఏ తప్పు చేయకపోయినా, పొరపాటు చేయకపోయినా నాకెందుకో శ్రమలు అనే ప్రశ్న వస్తుంది. అయితే ఈ రోజు నీవు గ్రహించవలసిన విషయం ఏమిటంటే నిన్ను విరువడానికి దేవుడు ఒక ఆలోచన కలిగియున్నాడు. రొట్టెరొట్టెగా ఉండడానికి వీలులేదు. నేను ఆశీర్వదించిన, దీవించిన రొట్టె, అప్పగించుకున్న రొట్టె రొట్టెగా ఉండడానికి వీలులేదు. ఈ రొట్టె వేలాదిప్రజలకు ఆశీర్వాదకరంగా మారాలి. వేలాదిమంది ఆకలితీర్చడానికి ఈ రొట్టెను విరువవలసి వచ్చింది. ఒకబాలుని ఆకలి తీర్చడానికి పంపించబడినరొట్టె వేలమంది ఆకలి తీర్చడానికి రొట్టెవిరువబడాలా? లేదా? మీ యింట్లో నలుగురు పిల్లలున్నారనుకోండి రెండురొట్టెలే మీ దగ్గర ఉంటే ఏం చేస్తారు? వాటిని సమానంగా విరచి నలుగురికి ఇస్తారు. అనేకులకు ఆశీర్వాదకరంగా ఉండడానికి విరువబడాలి. విరువబడిన తర్వాతే యోబు రెండంతలుగా ఆశీర్వదింపబడ్డాడు.

ప్రియమైన దైవజనాంగమా! నీవు ఎప్పుడైతే దేవునికి అప్పగించుకుంటావో ప్రభువు నిన్ను నిశ్చయంగా విరుస్తాడు. ఎందుకు విరుస్తాడో తెలుసా? నీవు ఒక్కరొట్టెగా ఉండడానికి వీలులేదు. నీలోనుండి వేలకొలది రొట్టెలు సిద్దంకావాలి. నీ జీవితం విప్లవాత్మకంగా మారాలి. నీ బ్రతుకు మధ్యాహ్నకాల తేజస్సుకంటే అధికంగా ప్రకాశించాలి. గనుక అనేకులకు దీవెనకరంగా ఉండడానికి దేవుడు నిన్ను విరుస్తాడు.

పెంటమీద పడుకునే, కుక్కలు పందులు చినిగిన విస్తారాకులలో మిగివున్నఅన్నము తినడానికి పోట్లాడుకుంటూ వుంటే అక్కడే ఒక పిచ్చిపట్టిన మనిషి ఆ అన్నంకోసం ఎదిరి చూస్తున్నాడు. కుక్కలు, పందులతో కలిసి భోజనం చేస్తున్నాడు. రక్తం కక్కుతూ తన బట్టలన్ని రక్తపు మరకలతో, రైలుపట్టాలమీద తిరుగుతూ, బస్టాండ్‌లో పడుకుంటూ, హోటల్స్ దగ్గరకు వెళ్లగానే ఆపిచ్చివాన్ని వెళ్లగొట్టండి అని ప్రజలు తరుముతున్నారు. తినివేసిన విస్తారాకులలో ఏమి ఉంటుందండి? ఆ విస్తారాకుల దగ్గర కూర్చున్నాడు. ఆ స్థానంలో నీవు నేను ఉంటే ఎలా ఉంటుంది? ఇలా పిచ్చివాడై తిరుగుతున్నాడు. ఒకరోజు సాయంకాలం భర్త, భార్య, పిల్లలందరు కుటుంబ ప్రార్థన చేస్తుంటే గేట్‌తీసే ఉంది. ఆ పిచ్చివాడు లోపలికి వచ్చి కూర్చున్నాడు. ప్రార్థన తర్వాత వారు అతనిని పలకరించారు ఏదేదో జవాబు ఇచ్చాడు. ఆ ఇంటివారు యేసయ్యగురించి చెప్పి అక్కడినుండి అతన్ని పంపించారు. కారణం ఒళ్లంతా రక్తం, మురికి గుడ్డలు, కుక్కలతో , పందులతో తిరిగిఉన్నాడు గదా! దుర్వాసనతో ఉన్నాడు. ఆ ఇల్లును దాటి వెళ్తున్న మధ్యరాత్రి సమయంలో ఆకాశంనుండి దేవుని దర్శనం పిచ్చివాడై రక్తంకక్కుతున్న వ్యక్తిని తాకగానే వెంటనే ఆ వ్యక్తి బాగుపడి నిద్రలోనుండి లేచినవానివలె, ఇల్లును జ్ఞాపకం తెచ్చుకుని నేరుగా ఇంటికి వెళ్లి ఆరాత్రి స్నానం చేసి తన అన్నయొక్క బట్టలు వేసుకుని అరుగుమీద పడుకుని ఉన్నాడు. ఉదయం తలుపుతీయగానే ఆ మనిషిని చూసి ఖర్మ అని ఒక్కమాటకూడ పలకరించకుండా లోపలికి వెళ్లిపోయింది కన్నతల్లి. యింటివారందరు విచిత్రంగా చూస్తుండగా ఆ ఇంటిలోనుండి సూట్‌కేస్ చేతపట్టుకుని సేవకు బయలుదేరి ప్రపంచదేశాలకు ఒక గొప్ప

దైవజనునిగా అనేకులకు ఆశీర్వాదకరంగా మారిన బ్రదర్ ప్రసన్నగారి సాక్ష్యం మనకందరికి తెలిసిందే.

ఇది సాధారణమైన విషయం కాదు. ఈ దైవజనులు "నీచేతితోనే విరచిన రొట్టెనై ఆహారమౌదును అనేకులకు" అని పాట వ్రాసారు. ఒక సాధారణమైన వ్యక్తి అనేకమంది గొప్పగొప్ప దైవజనులను తయారుచేసారు. ఆయన వాక్యం బోధిస్తే కలెక్టర్లు, ప్రొఫెసర్లు, రాజకీయ నాయకులు నీ చేయి మా తలల మీదపెట్టి ప్రార్థనచేయండయ్యా అని ఆయన వెంట పరుగెత్తినారు. ఆశీర్వాదకరంగా మారిన జీవితం అంటే ఇది. ఎలామారింది? ఒక పిచ్చివాని చరిత్ర ఇంత అద్భుతంగా మారడానికి కారణమేమిటి? **అప్పగించుకున్న జీవితం, విరువబడిన జీవితం** దేవునిచేతిలో విరువబడిన రొట్టెవలె విరువబడ్డాడు. సేవకువచ్చిన తర్వాత భోజనంలేక, కప్పుకోడానికి బెడ్‌షీట్‌లేక న్యూస్‌పేపర్ కప్పుకుని, ఏతల్లియైన పిలిచి ఒకముద్ద అన్నంపెడుతుందేమోనని తలుపులదిక్కుచూసిన దినాలు. ఎప్పుడైతే రొట్టె విరువబడ్తుందో రొట్టెలోనుండే ఆశీర్వాదాలు పుట్టుకొస్తాయి.

ప్రియమైన దైవజనాంగమా! నీవెప్పుడైతే దేవుని సన్నిధిలో విరువబడ్తావో, దేవా నన్ను అనేకులకు ఆశీర్వాదకరంగా మార్చు అని నీవెప్పుడైతే ప్రార్థిస్తావో నిన్ను అనేకులకు దీవెనకరంగా దేవుడు మారుస్తాడు. నీవు దేవుని చేతిలో విరువబడడానికి అప్పగించుకోవాలి. అప్పుడే అనేకులకు ఆశీర్వాదకరంగా మారుతావు. చిన్నచిన్న బాధలు కష్టాలు వచ్చినప్పుడు కృంగిపోయి నీరసించిదేవుడు ఏంచేసాడు? అని అనకూడదు. నిన్ను విరచిన తర్వాతే దేవుడు ఆశీర్వదిస్తాడు. 5వేలమంది ఆకలి తీరాలంటే మామూలు విషయం కాదు. ఆశీర్వాదానికి వేరే మార్గమే లేదు విరువబడడమే మార్గం. విరువబడిన రొట్టె ఎంతమంది ఆకలి తీర్చింది? 5వేలమంది పురుషులు, మరి స్త్రీలు ఎంతమంది? పిల్లలు ఎంతమంది?కనీసం 10వేలమంది ఆకలి 5రొట్టెలతో తీరింది. నీ ద్వారా నీ గ్రామంలో ఉన్నవారి, నీ బంధువుల ఆకలి, నిన్ను నమ్మిన వారి ఆకలి తీరాలి. అదే మన ప్రార్థన అయివుండాలి.

## మిగిలిన రొట్టెలు

**"వారందరు తిని తృప్తిపొందిన తరువాత మిగిలిన ముక్కలు పండ్రెండు గంపల నిండా ఎత్తిరి". మత్తయి 14:19.**

బాలుడు ఎన్నిగంపల రొట్టెలు ప్రభువుకు ఇచ్చాడు? ఒకేఒక్క గంపలో ఉన్న 5రొట్టెలను 2చేపలను ఇచ్చాడు. ఇప్పుడు మిగిలినవి ఎన్ని గంపలు ఎత్తారు? 12గంపలనిండా ఎత్తారు. ఒకగంపలో ఇచ్చిన రొట్టెచేపలు 12గంపలు ఎలా అయినాయి. దేవునికి నిన్ను నీవు అప్పగించుకుంటే దేవుడు నిన్ను దీవించగా నీ దీవెన గంపలనిండా రొట్టెలు ఉన్నట్లుగా, దేవుడు సకల సమృద్ధితో నిన్ను ఆశీర్వదించి నీ గిన్నె నిండిపొరునట్లుగా చేస్తాడు. 12గంపలు మిగిలినట్లుగా నీ ద్వారా అనేకులు దీవించబడి, నీ గురించి సాక్ష్యాన్ని పలుకుతారు. వారిద్వారా

మేము చేప్పలేనంత దీవెనకరంగా ఉన్నామని సాక్ష్యం చేప్తారు. మనమే ఆకలి దాహం మధ్యలో ఉంటే అన్యుల పరిస్థితి ఏమిటి? మనం ఆకలితో కాదు ఇతరుల ఆకలి మనంతీర్చాలి. ఆశీర్వదింపబడినరొట్టె, అప్పగించుకున్న రొట్టె, విరువబడినరొట్టె, ఆకలితీర్చినరొట్టె, మిగిలినరొట్టెవలె నిన్ను నిండుగా ఆశీర్వదించాలని దేవుడు ఆశకలిగివున్నాడు. మీరు నిండైన ఆశీర్వాదాలతో నింపబడాలంటే ప్రభువుకు అప్పగించుకో. అప్పగించుకోవడంద్వారా దీవింపబడ్తావు. నీవు అప్పగించుకోవడం వలన ఎంతోమంది నీ మూలంగా సంతోషంగా ఉంటారు. మనజీవితాలు ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండాలి. మన బ్రతుకు నలుగురికి ప్రయోజనకరంగా మారాలి. మనకు ఉన్నది ఒకే ఒక జన్మ ఆ జన్మను సార్థకం చేసుకోవాలి. మానవజన్మ శ్రేష్టమైనది, విలువైనది. ఆ జన్మను వ్యర్థంగా ముగించకు, నీ జీవితాన్ని విప్లవాత్మకంగా మార్చి వేవేల కుటుంబాలకు దేవుడు నిన్ను ఆశీర్వాదకరంగా ఉంచును గాక.

ఆమెన్.


# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా NEW
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. నీకురాజుఎవరు ?

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం. మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal, Adilabad. 504106**
**Phone:08734-240147, 9390011485**

30 రోజులు మాత్రమే

# నిస్సీ
# 2016 - బైబిల్ సెమినార్

## జూలై నెల 1 నుండి 30వరకు

**దరఖాస్తు ఫారము**

పేరు:..........................................................................................

చిరునామా:...................................................................................

జిల్లా :..........................................................................................

వయస్సు:.....................................................................................

మీ సంస్థ/సంఘంపేరు:..................................................................

ఫోన్ నం:......................................................................................

**సంఘములో మీ స్థానం?**
(దయచేసి మీకు సంబంధించిన బాక్సును టిక్ చేయండి)

☐ సంఘకాపరి ☐ సువార్తికులు ☐ బైబిల్ స్కూల్ టీచర్ ☐ సంఘపెద్ద ☐ విశ్వాసి

**దరఖాస్తుదారుని సంతకం :**

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

## ఈ బైబిల్ సెమినార్‌లో పాల్గొనదలచినవారు
## దయచేసి గమనించండి!

1. జూలై 1వ తేదీ నుండి 30వ తేదీ (శనివారము)వరకు జరుగును. కావున ఉదయం 9గం॥ల లోపు సదస్సులో చేరవలయును.
2. దేశవిదేశాలలో వాడబడుతున్న గొప్ప దైవజనుల ద్వారా ఈ తరగతులు నిర్వహించబడును.
3. బైబిల్, నోట్‌బుక్, పెన్ను, బెడ్‌షీట్, దుస్తులు కావలసిన వస్తువులనుతీసుకొనిరావలయును
4. సామాన్య ఉచితవసతి కల్పించబడును
5. టిఫిన్, మధ్యాహ్నభోజనం మరియు రాత్రి భోజనం సదుపాయాలు కలవు
6. ఈ సదస్సులో పాల్గొనే ప్రతి ఒక్కరు అన్ని తరగతులకు హాజరు కావలయును. అన్ని సెక్షన్స్‌కు హాజరైనవారికి మాత్రమే సర్టిఫికేట్స్ ఇవ్వబడును
7. సదస్సు చివరిలో పరీక్ష నిర్వహించబడును. గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులు ఇవ్వబడును.
8. రిజిస్ట్రేషన్ ఫీజు రూ॥ 500/- అప్లికేషన్ ఫారమ్‌తో పాటు చెల్లించవలెను.
9. అప్లికేషన్స్ స్వకరించడానికి చివరితేదీ జూన్ 20.
10. దయచేసి పిల్లలను ఈ సదస్సులోనికి తీసికొని రావలదు.
11. వివరములకు సంప్రదించవలసిన
    మా ఫోన్ నంబర్స్ : **8374951971, 9390011485, 08734-240147**
12. పూర్తి చేసిన అప్లికేషన్ ఫారమ్‌ను ఈ క్రింది అడ్రస్సుకు పంపించవలెను.
    **నిస్సీ మినిస్ట్రీస్,** H No:1-3-132/A6 శాస్త్రీనగర్, నిర్మల్, జిల్లా:ఆదిలాబాద్, పిన్ : **504106.**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్, ఆదిలాబాద్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www. nissi ministries.org

Email ID: nissi.ministries@yahoo.com

Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106

Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

**శాస్త్రీనగర్, నిర్మల్, ఆదిలాబాద్ 504106**

**ఫోన్ : 08734-240147, 9390011485**

Website: www. nissi ministries.org

Email ID: nissi.ministries@yahoo.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106**

**Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106**